స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు..

**హైకోర్టులో ముగిసిన వాదనలు**

16న తీర్పు వెలువరించనున్న హైకోర్టు

2లో..



| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 94 | శనివారం, 22 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 94 | SATURDAY, AUGUST 22, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |





## సీఎం అమెరికా పర్యటనకు
# కేంద్రం బ్రేక్

- అనుమతి నిరాకరణ • క్లియరెన్స్ నిరాకరించడంతో లండన్ పర్యటన ముగించుకుని నేరుగా హైదరాబాద్‌కు తిరుగుపయనం • యూకేలో సీఎం రేవంత్‌రెడ్డి విద్యా సంస్థలతో కీలక చర్చలు • కేంద్రం అనుమతి నిరాకరణతో బోస్టన్ పర్యటన రద్దు • ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి • ప్రపంచస్థాయి విద్యా సంస్థలను హైదరాబాద్‌కు తీసుకొస్తాం

హైదరాబాద్, ఆగస్టు 21 (వార్తా వేదిక సూర్య):

కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ నుంచి అమెరికా పర్యటనకు అనుమతి లభించకపోవడంతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అమెరికా పర్యటనను రద్దు చేసుకుంది. యూకే, అమెరికా దేశాల పర్యటనకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి అనుమతి కోరగా తొలుత యూకే పర్యటనకు మాత్రమే అనుమతి లభించింది. అధికారిక ప్రతినిధి బృందం యూకే చేరుకున్న అనంతరం అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వడం లేదని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇచ్చింది. అమెరికా పర్యటనకు రాజకీయ కారణాలతో అనుమతి నిరాకరించారంటూ కేంద్రం మిగతా 2లో..



## ఎల్‌నినో సవాళ్లను
# సమష్టిగా ఎదుర్కొందాం

- సవాళ్లను అవకాశంగా మార్చుకోవాలి • నీటి సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటలు, గ్రామీణ ఉపాధికి ప్రాధాన్యం • అక్టోబర్, నవంబర్ నెలలు అత్యంత కీలకం.. • పంట చేతికొచ్చే సమయంలో నీటి కొరత రాకుండా చూడాలి • భూగర్భ జలాలను అంచనా వేసి, ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించాలి • ప్రతి గ్రామానికి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక • ఐదు, పదేళ్ల దృష్టితో గ్రామాల అభివృద్ధి • ప్రతి అభివృద్ధి పనికి జియో ట్యాగింగ్ తప్పనిసరి • వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య శాఖల సమన్వయంతో ముందడుగు • అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రైతుల కష్టాలను తీర్చాలి • వర్క్‌షాపులో పలువురు మంత్రుల సూచన

హైదరాబాద్, (వార్తా వేదిక సూర్య):

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో గ్రామాలను ఇప్పటి నుంచే సన్నద్ధం చేయాలని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, వాకిటి శ్రీహరి సూచించారు. నీటి సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటలు, గ్రామీణ ఉపాధికి ప్రాధాన్యతనిస్తూ ముందస్తు ప్రణాళికతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. రాజేంద్రనగర్‌లోని టీజీఐఆర్డీలో శుక్రవారం ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రతి గ్రామానికి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించి, ఐదు, పది సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పనులు చేపట్టాలని మంత్రులు సూచించారు. గ్రామ అభివృద్ధి ప్రణాళికలు గ్రామసభల నుంచే రావాలని, ప్రతి పనికి జియో ట్యాగింగ్ తప్పనిసరి చేయాలని తెలిపారు. నీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊట కుంటలు, వ్యవసాయ చెరువులు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణాన్ని విస్తృతంగా చేపట్టాలని సూచించారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్య, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేసి ఒకే పనితో అనేక ప్రయోజనాలు కలిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ జీపీఎస్‌వీపీ కేవలం పత్రం కాదని, గ్రామ భవిష్యత్తు అభివృద్ధికి మార్గదర్శకమని తెలిపారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఎల్‌నినోను ఆపలేకపోయినా దాని ప్రభావాన్ని తగ్గించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవచ్చన్నారు. రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించాలని సూచించారు. మంత్రి వాకిటి శ్రీహరి పంటల మార్పిడి, పశుసంవర్ధక, మత్స్య రంగాలపై ముందస్తు ప్రణాళిక అవసరమన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి వెబ్‌సైట్‌ను మంత్రులు, సీఎస్ ప్రారంభించారు. గ్రామ జనాభా, వనరులు, అవసరాలు, అభివృద్ధి పనుల వివరాలను అందులో పొందుపరచనున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి సీతక్క మిగతా 2లో..

## సీఎం పర్యటనపై అనవసర రాజకీయం వద్దు

- పెట్టుబడుల సమావేశాలకు అధికారుల బృందానికి అనుమతులిచ్చారు
- ప్రైవేట్ మెడికల్ కాలేజీల అదనపు ఫీజులు వెంటనే రీఫండ్ చేయాలి
- బీజేపీలో చేరిన ప్రముఖ వైద్యులకు రాంచందర్‌రావు స్వాగతం



ముఖ్యమంత్రి విదేశీ పర్యటనకు సంబంధించిన అనుమతుల వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ అనవసర రాజకీయాలు చేయడం మానుకోవాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు సూచించారు. ముఖ్యమంత్రితో వెళ్లే అధికారుల ప్రతినిధి బృందానికి పెట్టుబడుల సమావేశాలు, ఒప్పందాలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు కేంద్రం ఇప్పటికే అనుమతులు ఇచ్చిందని తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు, ముఖ్యమంత్రి విదేశీ పర్యటన అనుమతులు, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో విద్యార్థుల నుంచి అదనపు ఫీజుల వసూళ్లపై మాట్లాడారు. 6లో..

## రాజకీయ పర్యటనలకు
# ప్రాధాన్యం ఇవ్వం

- అందుకే సీఎం రేవంత్ పర్యటనకు అనుమతి నిరాకరణ
- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వివరణ




న్యూఢిల్లీ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదు. దీనిపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పందించింది. శుక్రవారం న్యూఢిల్లీలో ఆ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వివరణ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి బ్రిటన్ పర్యటనకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే సీఎంలు, ఇతర ప్రముఖుల పర్యటనలను.. రాజకీయ క్లియరెన్స్ కోసం అంచనా వేస్తామని ఆయన వివరించారు. ప్రతిపాదిత కార్యక్రమం పదవికి, పర్యటన ఉద్దేశానికి అనుగుణంగా ఉండాలని ఈ సందర్భంగా జైస్వాల్ స్పష్టం చేశారు. అమెరికా పర్యటన అంశంలో అలా లేదన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి యఎస్ పర్యటనకు క్లియరెన్స్ నిరాకరించామని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. 10 రోజుల విదేశీ పర్యటన కోసం సీఎం రేవంత్ రెడ్డి లండన్‌కు బయలుదేరి వెళ్లారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కోసం న్యూఢిల్లీ వెళ్లిన ఆయన బుధవారం అర్ధరాత్రి తర్వాత అక్కడి నుంచి బయలుదేరి విదేశాలకు వెళ్లారు. ముందుగా అనుకున్న ప్రకారం.. ఆగస్టు 30వ తేదీ వరకు బ్రిటన్, అమెరికాల్లో సీఎం బృందం పర్యటించ నుంది. ఈ రెండు దేశాల్లోని వివిధ యనివర్సిటీలను సందర్శించి తెలంగాణలో ఉన్నత విద్య, క్రీడల అభివృద్ధిపై ఈ బృందం చర్చించనుంది. అలాగే లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ వర్సిటీలోని బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌ను సీఎం బృందం సందర్శించనుంది. అక్కడి ఎమిరేట్స్ స్టేడియంలో ఫుట్‌బాల్ ప్రజెంటేషన్‌లో పాల్గొనుంది. అనంతరం యఎస్‌కు సీఎం బృందం బయలుదేరి వెళ్లాల్సి ఉంది. కానీ సీఎం రేవంత్ అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వ లేదు. దాంతో ఆయన లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. అయితే యఎస్ పర్యటనకు వెళ్లాలని అధికారుల బృందాన్ని సీఎం రేవంత్ ఆదేశించినట్లు తెలుస్తోంది.



## మండల రెవెన్యూ కార్యాలయంలో టాయిలెట్ శుభ్రం చేసిన
# మంత్రి జూపల్లి

- పెంట్లవెల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ • రికార్డులు, పెండింగ్ ఫైళ్లను పరిశీలించిన మంత్రి • అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం • ప్రజల దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టొద్దని ఆదేశం • పరిశుభ్రతపై అధికారులకు స్వయంగా మంత్రి పాఠం • పారిశుద్ధ్య సామగ్రి, టైల్స్ కోసం తక్షణ ఆర్థిక సాయం

6లో..

# ఎకరా రూ.264 కోట్లు

- రాయదుర్గం భూములకు రికార్డు ధర • వేలంలో అధిక ధర చెల్లించిన ఎంఎస్ఎన్ రియాలిటీ సంస్థ




హైదరాబాబాద్, ఆగస్టు 21 (వార్త వేదిక సూర్య):

నగరంలోని రాయదుర్గంలో ఎకరం భూమి రికార్డు ధర పలికింది. పాన్ మక్తాలో సర్వే నంబర్ 83/1లోని 5.25 ఎకరాల భూమికి టీజీఐఐసీ శుక్రవారం వేలం నిర్వహించింది. ఈ వేలంలో ఎకరా రూ.264 కోట్లకు అమ్ముడుపోయింది. ఎంఎస్ఎన్ రియాలిటీ సంస్థ అధిక ధర చెల్లించి ఈ భూమిని సొంతం చేసుకుంది. మొత్తం 5.25 ఎకరాలనూ ఆ సంస్థే దక్కించుకుంది. ఇదే సర్వే నంబర్‌లో మే నెలలో నిర్వహించిన వేలంలో ఎకరా రూ.237 కోట్లు పలికింది. వేలంలో కనీస ధర రూ.175 కోట్లు, డిపాజిట్ రూ. 10 కోట్లుగా టీజీఐఐసీ నిర్ణయించింది. బిడ్డర్లు డిపాజిట్ చెల్లించి ఆన్‌లైన్ వేలంలో పాల్గొన్నారు. స్థిరాస్తి సంస్థలు పోటీపడి బిడ్డింగ్ దాఖలు చేశాయి. ఎంఎస్ఎన్ సంస్థ అధిక ధర చెల్లించి దక్కించుకుంది.

## రాయదుర్గం భూముల వేలానికి తొలగిన అడ్డంకి

- కేసులో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకణ • హైకోర్టులోనే తేల్చుకోవాలని పిటిషనర్‌కు సూచన



2లో..



## పేదల సంక్షేమం.. భూ సమస్యల పరిష్కారమే
# ప్రభుత్వ ప్రాధాన్యత

- సెప్టెంబర్ 15లోగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి • భూ రీసర్వేతో వివాదాలకు శాశ్వత పరిష్కారం • సర్వే పూర్తయ్యాక భూ యజమానులకు మ్యాప్ అందిస్తాం • ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు

హైదరాబాద్, ఆగస్టు 21 (వార్తా వేదిక సూర్య):

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి కులం, మతం, రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, అవినీతి, విధుల్లో అలసత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. భూ సమస్యలకు శాశ్వత మిగతా 2లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY తెలుగు దినపత్రిక
సంపుటి:2 | సంచిక: 94 శనివారం 22 ఆగస్టు, 2026

## ఎల్‌నినో సవాళ్లను సమష్టిగా ఎదుర్కొందాం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. అందరికీ సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను ప్రస్తుతం ఉన్న రెండు లక్షల లోపు నుంచి కనీసం 12 లక్షలకు పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు.



## 'గ్లోబల్ సమ్మిట్'కు పకడ్బందీ ఏర్పాట్లు

**అధికారులకు సంజయ్ జాజు ఆదేశం**

హైదరాబాద్, ఆగస్టు 21 (వార్త వేదిక సూర్య): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. డిసెంబర్‌లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ ? ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎస్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మిట్ నిర్వహణకు సంబంధించి వివిధ అంశాలపై అధికారులతో సమీక్షించారు. దేశంలోని వివిధ దేశాల రాయబారులు, హైకమిషనర్లకు ప్రత్యేక ఆహ్వానాలు పంపాలని, ఆయా దేశాల్లోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను కూడా సమ్మిట్‌కు ఆహ్వానించాలని సీఎస్ సూచించారు. అదేవిధంగా, దేశంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థలు, శాస్త్ర?సాంకేతిక, వైద్య, విద్య, మౌలిక వసతులు తదితర రంగాల ప్రముఖులను సమ్మిట్‌లో పాల్గొనేలా ముందుగానే ఆహ్వానాలు పంపాలని ఆదేశించారు. సమ్మిట్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన వివిధ కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రతి కమిటీకి స్పష్టమైన బాధ్యతలను అప్పగించి సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణలోని వివిధ రంగాల సామర్థ్యాన్ని, పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా వివిధ రంగాలకు సంబంధించిన ఎక్స్ పో (ఇలూనీబ)లను ఏర్పాటు చేయాలని, వాటిలో ప్రముఖ కంపెనీలు, సంస్థలు భాగస్వామ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ రైజింగ్ ? ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు మార్గదర్శకత్వం అందించేందుకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, నిపుణులతో కూడిన సలహా మండలి ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సమ్మిట్‌ను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించి, తెలంగాణను ప్రపంచస్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా మరింతగా ప్రతిష్టించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శ్రీ శశాంక, పరిశ్రమలశాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ అజిత్ రెడ్డి, పరిశ్రమల డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నికకల విలీనంతో నష్టం లేదు: వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్, ఆగస్టు 21 (వార్త వేదిక సూర్య): నగరంలోని మాసబ్‌ట్యాంక్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో మంత్రి వివేక్ ముఖాముఖి నిర్వహించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థుల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖ పరిధిలోకి తెచ్చిన నేపథ్యంలో విద్యార్థులు పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఒక్కో అంశంపై మంత్రి వారికి స్పష్టత ఇచ్చారు. ఫీజులు, పరీక్షలు, ఈసెట్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై వివరించారు. ఇప్పటికే చదువుతున్న విద్యార్థుల ప్రయోజనాలకు భంగం కలగదని భరోసా ఇచ్చారు. పాలిటెక్నిక్‌లలో అభివృద్ధి, ఆధునిక సాంకేతిక విద్యతో పాటు పరిశ్రమలతో అనుసంధానం, ఉపాధి కల్పనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు.

# సీఎం అమెరికా పర్యటనకు కేంద్రం బ్రేక్

(మొదటి పేజీ తరువాయి)

నుంచి సమాచారం రావడంపై ముఖ్యమంత్రి తీవ్ర విస్మయం వ్యక్తం చేశారు. అయినప్పటికీ కేంద్ర నిర్ణయాన్ని గౌరవిస్తూ బోస్టన్ పర్యటనను రద్దు చేసుకుని లండన్ నుంచి హైదరాబాద్‌కు తిరిగి రావాలని నిర్ణయించారు. అయితే ఇప్పటికే ప్రణాళికలో ఉన్న యూకే పర్యటనను కొనసాగిస్తూ అక్కడి ప్రముఖ విద్యా, నైపుణ్య, క్రీడా సంస్థలతో తెలంగాణకు సంబంధించిన భాగస్వామ్యాలపై చర్చలు జరుపుతున్నారు. ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థలను తెలంగాణకు తీసుకురావడం, హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడం తెలంగాణ రైజింగ్ పర్యటన ప్రధాన లక్ష్యాల్లో ఒకటని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాల నుంచి విద్య, నైపుణ్యాలు, శిక్షణ పొందాలన్న తెలంగాణ యువత ఆకాంక్షలకు ఈ భాగస్వామ్యాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. దేశ నిర్మాణం, యువత భవిష్యత్తు వంటి అంశాల్లో రాజకీయాలు, ఎన్నికలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికా పర్యటనకు సంబంధించి వివిధ విశ్వవిద్యాలయాలతో ఇప్పటికే జరిగిన సంప్రదింపులను అధికారులు కొనసాగించాలని సీఎం ఆదేశించారు. ఆయా విశ్వవిద్యాలయాలతో అవసరమైన అవగాహన ఒప్పందాలు, భాగస్వామ్య ఒప్పందాలను పూర్తి చేయాలని సూచించారు. ఇదిలా ఉండగా యూకే పర్యటనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని సందర్శించారు. దాదాపు 900 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ విశ్వవిద్యాలయంలో సీఎం తన ప్రతినిధి బృందంతో కలిసి పర్యటించారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ పరిధిలోని బ్లావాట్‌నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌ను కూడా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మాయా ట్యూడర్, ప్రొఫెసర్ ఫైసల్ దేవ్జీ తెలంగాణ ప్రతినిధి బృందాన్ని క్యాంపస్‌లో కలిశారు. మాజీ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుతో పాటు ఇతర అధికారులు, ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణకు సంబంధించిన పలు అంశాలు, పాలన, విద్య, ప్రజా విధానాలపై చర్చలు ప్రారంభమయ్యాయి. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి భారతదేశంతో ప్రత్యేక అనుబంధం ఉందని ఈ సందర్భంగా ప్రస్తావించారు. మాజీ ప్రధానమంత్రి దివంగత ఇందిరాగాంధీ ఆక్స్‌ఫర్డ్‌లో విద్యాభ్యాసం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. యూకే పర్యటనలో భాగంగా ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, లండన్ బిజినెస్ స్కూల్, యూనివర్సిటీ ఆఫ్ లండన్ తదితర ప్రముఖ విద్యాసంస్థల ప్రతినిధులతో సీఎం సమావేశాలు కొనసాగించనున్నారు. యూకేలోని ప్రముఖ క్రీడా సంస్థలు, నైపుణ్యాభివృద్ధి రంగ నాయకులతోనూ చర్చించి తెలంగాణతో భాగస్వామ్యాలను ఖరారు చేసేందుకు ప్రయత్నించనున్నారు. హైదరాబాద్‌ను ప్రపంచంలోని అగ్రశ్రేణి నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోనే ప్రపంచ స్థాయి విద్య, నైపుణ్య శిక్షణ, సర్టిఫికేషన్ అందుబాటులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యా సంస్థలను భారత్‌కు, తెలంగాణకు తీసుకురావడం ద్వారా యువతకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, జేఎన్‌టీయూ వంటి సంస్థలతో హైదరాబాద్ ఇప్పటికే మానవ వనరుల కేంద్రంగా ఎదిగిందని, ఐఐటీ, ఐఎస్‌బీ, ఐఐఐటీ, నల్సార్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల రాకతో అంతర్జాతీయ సంస్థలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను ఆకర్షించే స్థాయికి చేరిందని సీఎం వివరించారు. ఇప్పుడు ప్రపంచస్థాయి విద్య, నైపుణ్య సంస్థలకు హైదరాబాద్‌ను కేంద్రంగా మార్చి 21వ శతాబ్దపు తెలంగాణ అభివృద్ధికి మరింత బలం చేకూర్చడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

# పేదల సంక్షేమం.. భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కారం చూపేలా భూ రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, సెప్టెంబర్ 15లోగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్‌కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు, హౌసింగ్ ఎండీ గౌతమ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తదితరులతో కలిసి మంత్రి జగిత్యాల జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా జగిత్యాల, మెట్‌పల్లి ఆర్డీవో కార్యాలయాలు, భీమారం, ఎండపల్లి తహసీల్దార్ కార్యాలయాలు, మాల్యాల, మెట్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. మొత్తం ఆరు కార్యాలయాల నిర్మాణానికి రూ.11.80 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆధునిక వసతులతో కార్యాలయాలను నిర్మించి ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుతూ ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడతలో 3,500 ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఎల్-1, ఎల్-2, ఎల్-3 వంటి సాంకేతిక వర్గీకరణల కంటే అర్హతకు ప్రాధాన్యత ఇవ్వాలని, నిజమైన పేదలను గుర్తించి ఇళ్లు మంజూరు చేయాలని సూచించారు. సెప్టెంబర్ 15లోగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తుది జాబితాను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అర్హులైన ఒక్క కుటుంబం కూడా మిగిలిపోకుండా మరోసారి దరఖాస్తులు స్వీకరించి, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 10,365 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 8,079 మంది లబ్ధిదారులకు రూ.227.32 కోట్ల నిధులు విడుదలైనట్లు కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మంత్రులు ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను తెలుసుకున్నారు. 12 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేశారు. చెరువులో ప్రమాదవశాత్తు మృతి చెందిన ఇద్దరు చిన్నారుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందించారు. రాష్ట్రంలో చేపడుతున్న భూ రీ సర్వే అత్యంత కీలకమైన కార్యక్రమమని మంత్రి పొంగులేటి అన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే రీ సర్వే ప్రధాన లక్ష్యమని తెలిపారు. సర్వే పూర్తయిన వెంటనే భూ యజమానులకు సంబంధిత మ్యాప్ అందిస్తే భవిష్యత్‌లో వివాదాలకు అవకాశం ఉండదన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. రీ సర్వే పనులను పెండింగ్‌లో పెట్టే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. లైసెన్సు సర్వేయర్లకు ప్రతి 15 రోజులకు ఎకరాకు రూ.60 చొప్పున చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 22-ఏ, భూ భారతి, అసైన్డ్ భూములకు సంబంధించిన కేసులను పారదర్శకంగా, వేగంగా పరిష్కరించాలని మంత్రి సూచించారు. అవసరమైతే 24 గంటలూ పనిచేసి కేసులను పూర్తి చేయాలని ఆదేశించారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను కూడా వేగంగా పరిష్కరించాలన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నాలుగు జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ, హౌసింగ్ శాఖల అధికారులతో జగిత్యాల కలెక్టరేట్‌లో మంత్రి సుమారు నాలుగు గంటల పాటు విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ సమస్యలు, భూ రీ సర్వే, 22-ఏ కేసులు, భూ భారతి దరఖాస్తులు, అసైన్డ్ భూముల సమస్యలపై జిల్లాల వారీగా సమీక్షించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, ఇచ్చిన ఆదేశాలను వెంటనే అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల తహసీల్దార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. మరికొంత మంది అధికారులు విధుల్లో అలసత్వం వహిస్తున్నట్లు గుర్తించిన నేపథ్యంలో వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సూచించారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అధికారులు తమకు కేటాయించిన హెడ్‌క్వార్టర్లలో నివాసం ఉంటున్నారా లేదా అనే అంశంపై నివేదికలు తెప్పించాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రజలతో అధికారులు, సిబ్బంది గౌరవంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. చిన్న రెవెన్యూ సమస్యను కూడా క్షేత్రస్థాయిలో గుర్తించి పరిష్కరించాలని, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా చూడాలని అన్నారు. రెవెన్యూ శాఖపై ఉన్న అవినీతి మచ్చను తొలగించేలా అధికారులు పనిచేయాలని సూచించారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులుగా తేలితే సస్పెన్షన్‌తో సహా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో సర్వే చేసేందుకు రూ.లక్ష డిమాండ్ చేసినట్లు ఓ మహిళ ఫిర్యాదు చేసిన ఘటనపై సంబంధిత తహసీల్దార్‌కు ఛార్జ్‌మెమో జారీ చేయాలని ఆదేశించారు. ఇకపై కలెక్టర్లకు సమాచారం ఇవ్వకుండానే ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని మంత్రి స్పష్టం చేశారు. రెవెన్యూ, తహసీల్దార్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ శాఖలో పాత తరహా విధానాలకు స్వస్తి పలికి ప్రజలకు మరింత సులభతరంగా, పారదర్శకంగా సేవలు అందించే కొత్త విధానాలను తీసుకురాబోతున్నట్లు మంత్రి తెలిపారు. అసైన్డ్ భూముల అంశంపై శాసనసభలో విస్తృతంగా చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. నూకలపల్లి 2బీహెచ్‌కే కాలనీలో తొలి దశలో రూ.32 కోట్లతో తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ తదితర మౌలిక వసతులు కల్పించినట్లు మంత్రి తెలిపారు. రెండో దశలో పాఠశాల ఏర్పాటుకు నిధులు విడుదల చేస్తామని చెప్పారు. కాలనీలో రేషన్ దుకాణం, బస్సు సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఇకపై అధికారుల పనితీరు, కార్యాలయాల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తప్పులు దొర్లితే ఎవరినీ ఉపేక్షించేది లేదని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ ఎల్. రమణ, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఫలించిన రాహుల్ పోరాటం

- పెల్లెట్ గన్ బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్
- నిరసనకు దిగిన రాహుల గాంధీ
- ఎట్టకేలకు ఎఫ్ఐఆర్ నమోదు

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ విపక్షనేత రాహుల్ గాంధీ పోరాటం ఫలించింది. రాహుల్ పోరాటానికి కేంద్రం మెడలు వంచింది. రాహుల్ ధర్నాకి తలొగ్గిన ఢిల్లీ పోలీసులు జంతర్ మంతర్ దగ్గర సీజేపీ చలో పార్లమెంట్ నిరసనల్లో పెల్లెట్ గన్ కాల్పులపై ఎట్టకేలకు ఎఫఐఆర్ నమోదు చేశారు. నీట్ యజీ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జులై 20న విద్యార్థులు చలో పార్లమెంట్ కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. ఈ చలో పార్లమెంట్ తీవ్ర హింసాత్మకంగా మారింది. విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేశారు. నిరసనకారులపై పోలీసులు లాఠీచార్జ్, టియర్ గ్యాస్, పె'లలెట్ గన్స్ ప్రయోగించారు. సాహిల్ లోచబ్ అనే నిరసనకారుడు పె'లలెట్ గన్ కాల్పుల వల్ల తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనపై ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేయలేదు. దీంతో సాహిల్ లోచబ్ శుక్రవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆశ్రయించాడు. రాహుల్ గాంధీ స్వయంగా సాహిల్, అతని కుటుంబ సభ్యులను తీసుకుని స్టేషన్?కు వెళ్లి బాధితుడి ఫిర్యాదుపై ఎఫఐఆర్ నమోదు చేయాలని కోరాడు. కానీ పోలీసులు కేసు రిజిస్టర్ చేసేందుకు ఒప్పుకోలేదు. దీంతో రాహుల్ గాంధీ స్టేషన్ ముందు బైఠాయించి ఆందోళనకు దిగాడు.



బాధితుడి శరీరంలో 200కు పైగా పె'లలెట్ షెల్స్ ఉన్నాయని.. ఒక కంటి చూపు కోల్పోయినప్పటికీ కేసు నమోదు చేయరా అని పోలీసులు, కేంద్ర ప్రభుత్వం ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ ధర్నాకు సంఘీభావంగా కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున స్టేషన్ దగ్గరకు చేరుకున్నారు. బాధితుడి ఫిర్యాదుపై కేసు నమోదు చేసే వరకు వెనక్కి తగ్గేది లేదని రాహుల్ తెగేసి చెప్పాడు. కాంగ్రెస్ శ్రేణుల భారీ నిరసనలు, రాహుల్ గాంధీ పట్టుబట్టడంతో ఎట్టకేలకు దిగొచ్చిన ఢిల్లీ పోలీసులు బాధితుడు సాహిల్ లోచబ్ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు.

## రాయదుర్గం భూముల వేలానికి తొలగిన అడ్డంకి

న్యూఢిల్లీ: రాయదుర్గం పాన్‌మక్తా భూముల వేలం ప్రక్రియలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. టీజీఐఐసీ నిర్వహిస్తున్న భూముల వేలంపై జోక్యం చేసుకునేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. వేలం ప్రక్రియను సవాలు చేస్తూ జువ్వాడి ప్రణయ్ సింహారావు దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఏదైనా అభ్యంతరం ఉంటే హైకోర్టులోనే పరిష్కరించుకోవాలని సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ ధర్మాసనంలో జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ మోహన్ ఉన్నారు. దీంతో రాయదుర్గం పాన్‌మక్తా భూముల వేలం కొనసాగించేందుకు టీజీఐఐసీకి న్యాయపరమైన అడ్డంకులు తొలగినట్టయ్యాయి. రాయదుర్గం పాన్‌మక్తా ప్రాంతంలోని రెండు సర్వే నంబర్లలో సుమారు 11 ఎకరాల భూముల విక్రయానికి టీజీఐఐసీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఒక్కో ఎకరాకు రూ.175 కోట్లను కనీస ధరగా నిర్ణయించింది. ఈ వేలాన్ని సవాలు చేస్తూ ప్రణయ్ సింహారావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గతంలో కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చిందని, రక్షించాల్సిన భూములనే ఇప్పుడు వేలం వేస్తున్నారని పిటిషనర్ తరఫు న్యాయవాది నీరజ్ కిషన్ కౌల్ వాదించారు. అయితే పిటిషనర్ కోర్టును తప్పుదారి పట్టిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి వాదించారు. కంచ గచ్చిబౌలి భూములకు, ప్రస్తుతం వేలం వేయనున్న భూములకు ఎలాంటి సంబంధం లేదని, అవి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. టీజీఐఐసీ నోటిఫికేషన్‌లో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది. అంతే కాదు తదుపరి పిటీషన్‌పై విచారణకు నిరాకరించింది.

## తెలంగాణ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు హైకోర్టులో ముగిసిన వాదనలు

**16న తీర్పు వెలవరించనున్న హైకోర్టు**

హైదరాబాద్, ఆగస్టు 21 (వార్త వేదిక సూర్య): తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. దీంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు న్యాయస్థానం తెలిపింది. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ తరఫు న్యాయవాదులు హైకోర్టులో వాదనలు వినిపించారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఆయా ఎమ్మెల్యేలు ప్రచారం చేసిన వీడియోలను న్యాయస్థానానికి సమర్పించారు. అభివృద్ధి కోసం మాత్రమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంటున్నారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు కోర్టుకు తెలియజేశారు. ఏఐసీసీ అధికారిక కార్యక్రమాల్లో ఫిరాయింపు ఎమ్మెల్యేలు పాల్గొన్నారని, వీరి వీడియోలు ంఃఔ ఆంధ్రజ్యోతిలో ప్రసారం అయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని.. జాతీయ జెండాగా చెబుతున్నారని, జాతీయ జెండాలో అశోక చక్రం ఉంటుందని గండ్ర మోహన్ రావు.. కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే దానం నాగేందర్.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికై, ఎమ్మెల్యే పదవిలో కొనసాగుతూనే కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేశారని కోర్టుకు వివరించారు. పార్టీ సభ్యత్వం లేని వ్యక్తులకు ఎన్నికల్లో టికెట్ ఇవ్వడం సాధ్యం కాదని అన్నారు. ప్రధాన పత్రికలు, టీవీ ఛానళ్లలో ప్రసారమైన వార్తా కథనాలు, వీడియోలను కూడా బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు న్యాయస్థానం ముందు ఉంచారు. ఇరుపక్షాల వాదనలు పూర్తవడంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు హైకోర్టు పేర్కొంది.

## ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యల పరిష్కారానికి కృషి

**ఎక్కువ సంఖ్యలో కూలీలను నమోదు చేయాలి**

**మంత్రి సీతక్క వెల్లడి**

హైదరాబాద్, ఆగస్టు 21 (వార్త వేదిక సూర్య): ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులను పెంచడంలో ఫీల్డ్ అసిస్టెంట్ల పాత్ర కీలకమైనదని ఈ సందర్భంగా మంత్రి



సీతక్క అభివర్ణించారు. విరు ఎక్కువ సంఖ్యలో కూలీలను నమోదు చేసి.. వారితో పనులు చేయించాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రతిరోజు రెండు లక్షల కంటే తక్కువగా కూలీల నమోదు ఉందని వివరించారు. శుక్రవారం హైదరాబాద్ లో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రతినిధులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. చాలా ఏళ్లుగా వారి సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. గత ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్‌లను విధుల నుంచి తప్పించిందని మండిపడ్డారు. వారిని తిరిగి ఫీల్డ్ అసిస్టెంట్లుగా తమ ప్రభుత్వం విధుల్లోకి తీసుకుందని గుర్తు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్‌ల మధ్య వేతనంలో వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సైజు, పనుల కల్పనకు ముడి పెట్టకుండా ఫీల్డ్ అసిస్టెంట్‌లందరికీ ఒకే విధంగా వేతనం ఉండేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని భరోసా కల్పించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు.. తమను ఎఫ్‌టీఈలుగా గా కన్వర్ట్ చేయాలని కోరుతున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలతో చర్చించి.. త్వరలో తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని వెల్లడించారు. ఆ సంఖ్యను కనీసం12 లక్షలకు పెంచాల్సిన అవసరం ఉందని సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలు కూలీలతో పనులు చేయించినప్పుడు.. మనం ఎందుకు చేయించ లేకపోతున్నామని ఫీల్డ్ ప్రతినిధుల బృందాన్ని మంత్రి సీతక్క సూటిగా ప్రశ్నించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించి ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాల్సి ఉందని సూచించారు.



# రంగారెడ్డి



## దీన్ దయాల్ స్పర్శ పథకానికి స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసుకోండి

**- పోస్టల్ ఎస్పీ డి. శ్రీహరి**

సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి ఆగస్టు 21 :
సంగారెడ్డి జిల్లా పరిధిలోని 6 నుండి 9వ తరగతి విద్యార్థుల కోసం 2026-27 సంవత్సరానికి గాను దీన్ దయాల్ స్పర్శ్ పథకానికి స్కాలర్షిప్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని సంగారెడ్డి డివిజన్ పోస్టల్ ఎస్పీ డి. శ్రీహరి ఒక ప్రకటనలు తెలిపారు. పిల్లలలో ఫిలాటలీ పట్ల ఆసక్తిని పెంపొందించడం , స్టాంపుల సేకరణను ఒక హాబీగా ప్రోత్సహించడం దీని ముఖ్య ఉద్దేశమని ఎస్పీ అన్నారు. 6 వ తరగతి నుండి 9తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పథకానికి అర్హులని తెలిపారు. దీని కింద ఎంపికైన ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 6000/- చొప్పున స్కాలర్షిప్ అందించబడుననీ తెలిపారు. (త్రైమాసికానికి రూ. 1500/- చొప్పున). ఆసక్తి గల విద్యార్థులు తమ దరఖాస్తులను నిర్ణీత ఫార్మాట్ లో 15.09.2026 లోపు సంగారెడ్డి డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ కార్యాలయానికి సమర్పించవలెననీ ఎస్పీ తెలిపారు. వెబ్ సైట్: https://www.indiapost.gov.in/sparsh-philately ద్వారా దరఖాస్తు ఫారం పొందవచ్చని వివరించారు. కావున అర్హులైన విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఎస్పీ డి.శ్రీహరి కోరారు.

## పోచమ్మ తల్లి సన్నిధిలో ఘనంగా హోమం, ప్రత్యేక పూజలు

రాజేంద్రనగర్, ఆగస్టు 21 ( వార్త వేదిక సూర్య ) :



మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురం శ్రీ పోచమ్మ దేవాలయంలో గజస్తంభం ఏర్పాటు చేసి, మండలం సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీ పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హోమ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తుల కోసం అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహ కులు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్ర ప్రజలందరికి అమ్మవారి ఆశీస్సుల ఎల్లప్పుడూ ఉండాలి

**మాజీ కార్పొరేటర్ - డాక్టర్ హేమ సామల**

సికింద్రాబాద్, ఆగస్టు 21(వార్త వేదిక సూర్య)



వరలక్ష్మీ వ్రతం పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, సాంప్రదాయబద్ధంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించి కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమ్మవారి కృపతో ప్రతి ఇంటా సుఖశాంతులు, సంతోషం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ప్రార్థించారు.

వరలక్ష్మీ వ్రతం మహిళలకు ఎంతో పవిత్రమైన పండుగ అని, కుటుంబ సభ్యులందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు డా. సామల హేమ తెలిపారు. ఈ సందర్భంగా సీతాఫలమండి డివిజన్ ప్రజలకు, మహిళలకు మరియు రాష్ట్ర ప్రజలందరికీ వరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు తెలియజేశారు.

# గణేష్ ఉత్సవాలు, నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు



శంషాబాద్ జోన్‌లో అధికారుల సమన్వయ సమావేశం

రాజేంద్రనగర్, ఆగస్టు 21 ( వార్త వేదిక సూర్య ) :
రాబోయే గణేష్ చతుర్థి ఉత్సవాలు, గణేష్ విగ్రహాల ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు శంషాబాద్ జోన్ పరిధిలోని అన్ని సంబంధిత శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీల ప్రతినిధులతో జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి ఆయా శాఖల పరిధిలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులు విస్తృతంగా చర్చించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రద్దీ నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణ, ఊరేగింపు మార్గాల నిర్వహణ, ముఖ్యమైన ప్రాంతాల్లో పోలీసు బందోబస్తు వంటి అంశాలపై చర్చించారు.

మహానగర పాలక సంస్థ ఇంజినీరింగ్, పారిశుద్ధ్య విభాగాల ఆధ్వర్యంలో రహదారుల మరమ్మతులు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత, విద్యుత్ దీపాల ఏర్పాటు, నిమజ్జన ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాట్లు, వ్యర్థాల తొలగింపు, నిమజ్జనం అనంతరం శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని అధికారులు వివరించారు. జలమండలి, నీటిపారుదల శాఖ అధికారులు నిమజ్జన ప్రదేశాల్లో నీటి వనరుల భద్రత, అవసరమైన ముందస్తు జాగ్రత్తలు, ప్రజల రక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. విద్యుత్ శాఖ అధికారులు గణేష్ ఊరేగింపు మార్గాలు, నిమజ్జన ప్రాంతాల్లో విద్యుత్ భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ తీగలు, స్తంభాలను తనిఖీ చేయడం, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లను సరిచేయడం, తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు, దీపాల ఏర్పాట్లు, ఊరేగింపు విగ్రహాలు విద్యుత్ తీగలకు తగినంత దూరంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా సంబంధిత సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. సమావేశానికి శంషాబాద్ డీసీపీ రాజేష్, శంషాబాద్ జోన్ ట్రాఫిక్ డీసీపీ



రాహుల్ హెగ్డే, శాంతిభద్రతలు, ట్రాఫిక్ సహాయ పోలీసు కమిషనర్లు, పోలీసు స్టేషన్ అధికారులతో పాటు పర్యవేక్షణ ఇంజినీర్లు, కార్యనిర్వహణ ఇంజినీర్లు, ఉప కార్యనిర్వహణ ఇంజినీర్లు, పారిశుద్ధ్య విభాగం అధికారులు, జలమండలి అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు హాజరైయ్యారు . అలాగే భాగ్యనగర్ ఉత్సవ సమితి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, వివిధ గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులు సమావేశంలో పాల్గొని తమ సూచనలు, అవసరాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ అన్ని సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, అవసరమైన క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి, అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, రహదారుల నిర్వహణ, విద్యుత్ భద్రత, దీపాల ఏర్పాటు, నిమజ్జన ప్రాంతాల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గణేష్ ఉత్సవ నిర్వాహకులు, భక్తులు పోలీసు, మహానగర పాలక సంస్థ, విద్యుత్, జలమండలి, నీటిపారుదల తదితర శాఖలకు సహకరించాలని, అధికారులు సూచించిన ఊరేగింపు మార్గాలు, సమయాలు, భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జోనల్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను సురక్షితంగా, ప్రశాంతంగా, పరిశుభ్రంగా, సజావుగా నిర్వహించేందుకు శంషాబాద్ జోన్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు.

# నిత్యం కార్మికులతో ఉంటా

**-ఏ కార్మికులకు అన్యాయం జరిగిన ఊరుకునే ప్రసక్తే లేదు!!..**

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**

కూకట్‌పల్లి, ఆగస్టు 21 (వార్త వేదిక సూర్య) :
ఓ భవన నిర్మాణ కార్మికుడికి ప్రమాదశవత్తు కరెంటు తీగలపై పడి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కార్మికుడు బోరబండ నివాసి అతని పేరు ఇస్మాయిల్ గోకుల్ ప్లాట్స్ లో పనిచేస్తుండగా కరెంటు షాక్ తగిలి ప్రమాదానికి గురయ్యారు. ఈ విషయాన్ని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కి, ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తెలుసుకొని తోటి కార్మికులు రవి దగ్గరికి వెళ్లి ఇస్మాయిల్ అనే కార్మికునికి భవన నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగలడంతో అతను ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని అని తెలుపడం జరిగింది. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన అతను చికిత్స పొందుతున్న సికింద్రాబాద్ విజయ్ హాస్పిటల్ కి వెళ్లి ఇస్మాయిల్ నీ పరామర్శించి కుటుంబానికి మనోధైర్యం ఇచ్చారు. వెంటనే ఈ ప్రమాదం ఎలా జరిగిందని అక్కడున్న భవన నిర్మాణ కాంట్రాక్టర్ ని అదే విధంగా భవన నిర్మాణ ఓనర్ ఇద్దరితో మాట్లాడి వివరాలను తెలుసుకొని ఇస్మాయిల్ అనే కార్మికునికి న్యాయం చేయాలని కార్మిక



నాయకుడు రవి మాట్లాడారు. కాంట్రాక్టర్ ఆస్పత్రిలో ఖర్చులు ఇప్పటివరకు రెండు లక్షల 50 వేలు రూపాయలు కాంటాక్ట్ పెట్టడం జరిగింది. అదేవిధంగా ఇంటి యజమాని 1,80,000 రూపాయలు కార్మిక కుటుంబానికి ఇప్పించారు. మొత్తం హాస్పిటల్ ఖర్చులతో కలిపి నాలుగు లక్షల 30000/-వేల రూపాయలు ఇప్పటివరకు ఇప్పించారు. కార్మిక నాయకుడు రవి మాట్లాడుతూ కార్మికుల పట్ల నేనెప్పుడూ వాళ్ళ వెన్నంటే ఉంటూ ఏ కార్మికుడికి అన్యాయం జరిగిన సహించేది లేదు, న్యాయం చేసేదాకా ఊరుకునేది లేదని ప్రతి ఒక్క కార్మికునికి నేను అండగా ఉంటానని భరోసా ఒక బాధ్యత రహితంగా కార్మికులకు మీడియా మిత్రుల ద్వారా తెలిపారు. కార్మికుడు ఇస్మాయిల్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్ పాల్గొన్నారు.



## ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం.. కూలీ మృతి

రాజేంద్రనగర్, ఆగస్టు 21 ( వార్త వేదిక సూర్య ) :
పెద్దగోల్కొండ ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ కూలీ అక్కడికక్కడే మృతి చెందాడు. శంషాబాద్ పోలీసుల వివరాల ప్రకారం నాగరం గ్రామానికి చెందిన నేమలిగారి నవీన్ రాజ్ (48) గత రెండేళ్లుగా ఓ సంస్థలో కూలీగా పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం సుమారు 9.20 గంటల సమయంలో పెద్దగోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నంబర్ 15 సమీపంలో డివైడర్‌పై ఉన్న చెట్లకు గార్డెనింగ్ పనులు చేసేందుకు రోడ్డుపై ప్రమాద సూచిక కోన్లు ఏర్పాటు చేస్తున్నాడు. ఈసమయంలో తుక్కుగూడ నుంచి గచ్చిబౌలి వైపు వెళ్తున్న కియా కారు అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చి వెనుక నుంచి నవీన్ రాజ్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మృతుడి భార్య నేమలిగారి అండాలు సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్‌ను పోలీసులు గుర్తించారు. ఫిర్యాదు మేరకు శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాద ఘటనపై శంషాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వై. సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ గుప్త జన్మదిన వేడుకలు

**- శాలువా, గజమాలతో ఘన సన్మానం**

**- కేక్ కట్ చేయించి హృదయపూర్వక శుభాకాంక్షలు**

రాజేంద్రనగర్, ఆగస్టు 21 ( వార్త వేదిక సూర్య ) :





రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శంషాబాద్ మాజీ సర్పంచ్ ఆర్. గణేష్ గుప్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు ఘనంగా వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా గణేష్ గుప్తను శాలువా కప్పి, గజమాలతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేయించారు. అనంతరం ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ గణేష్ గుప్త ప్రజా సేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు, నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఓటరు నమోదుకు శ్రీకారం

**18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలి**

రాజేంద్రనగర్, ఆగస్టు 21 ( వార్త వేదిక సూర్య ) :
18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైనదని, అర్హత కలిగిన యువత తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 ఏళ్లు: 2026 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారు, అంటే 2008 అక్టోబర్ 1 లేదా అంతకు ముందు జన్మించిన వారు కొత్త ఓటరుగా నమోదు చేసు కోవడానికి అర్హులు. కావాల్సిన పత్రాలు: ఆధార్ కార్డు, జనన ధృవీకరణ పత్రం లేదా పదో తరగతి మెమో, బదిలీ ధృవీకరణ పత్రం, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, కుటుంబ సభ్యుల్లో ఒకరి ఓటరు గుర్తింపు కార్డు, మొబైల్ నంబర్ అవసరం. ఎక్కడ దరఖాస్తు చేయాలి: గ్రామ లేదా వార్డు సచివాలయం, మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే జాతీయ ఓటరు సేవా పోర్టల్ ద్వారా కూడా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. మీ ఓటు -- మీ హక్కు: అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

# రాజేందర్ నగర్‌లో 1.96 లక్షల మంది ఓటర్లకు నోటీసులు

**- డిజిటలైజేషన్‌లో 2.47 లక్షల ఓట్లపై అనిశ్చితి**

**- బీఆర్ఎస్ నాయకుడు అందె లక్ష్మణ్ రావు**

రాజేంద్రనగర్, ఆగస్టు 21 ( వార్త వేదిక సూర్య ) :
రాజేందర్ నగర్ నియోజకవర్గంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణకు ముందు 6,25,283 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 61.12 శాతం మేరకు 3,88,278 మంది ఓటర్ల డిజిటలైజేషన్ మాత్రమే పూర్తయిందని బీఆర్ఎస్ నాయకుడు అందె లక్ష్మణ్ రావు తెలిపారు. ఫలితంగా సుమారు 2.47 లక్షల మంది ఓటర్ల వివరాలపై అనిశ్చితి ఏర్పడిందన్నారు. ఇందులో మ్యాపింగ్ సక్రమంగా జరగని ఓటర్లు 99,496 మంది ఉండగా, పేర్లు, చిరునామాల్లో తప్పులు ఉన్న వారు 96,676 మంది ఉన్నారని ఆయన పేర్కొన్నారు. మొత్తం 1,96,172 మంది ఓటర్లకు అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారని తెలిపారు. సంబంధిత పత్రాలను సమర్పించి తమ ఓటు హక్కును కొనసాగించుకోవాలని, లేనిపక్షంలో ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉందని ఆయన సూచించారు. మణికొండ, నెక్నంపూర్‌లో తక్కువ డిజిటలైజేషన్ స్థానికంగా 127వ డివిజన్ మణికొండలో మొత్తం 33,423 మంది ఓటర్లు ఉండగా, 53.33 శాతం మేరకు 17,826 మంది ఓటర్ల డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. 128వ డివిజన్ నెక్నంపూర్‌లో 38,431 మంది ఓటర్లు ఉండగా, 58.4 శాతం మేరకు



21,290 మంది మాత్రమే డిజిటలైజేషన్ ప్రక్రియకు సహకరించారని పేర్కొన్నారు. ఈ రెండు డివిజన్లలో మొత్తం 58 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఓటరు సహాయ శిబిరానికి భారీ స్పందనమణికొండ, నెక్నంపూర్ డివిజన్ల ప్రజల సౌకర్యార్థం గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ నాయకులు నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఓటరు సహాయ శిబిరం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని మణికొండ క్వార్టర్స్ దివ్యజ్యోతి యువజన సంఘం సభ్యులు కందాడ రఘువరెడ్డి, వంశీకృష్ణ, ఆశిష్, ఆదర్శ్ తెలిపారు. శుక్రవారం మణికొండ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన సహాయ శిబిరానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై, పోలింగ్ కేంద్రాల సంఖ్య 29 నుంచి 81 వరకు తమ పేర్లు ఓటర్ల జాబితాలో సక్రమంగా నమోదయ్యాయా లేదా అనే విషయాలను పరిశీలించుకుని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఎన్నికల సమయంలో కుటుంబ సభ్యులు వేర్వేరు పోలింగ్ కేంద్రాలకు వెళ్లాల్సి రావడం వల్ల పిల్లాపాపలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఓట్లను ఒకే పోలింగ్ కేంద్రానికి మ్యాపింగ్ చేయడం ద్వారా ఈ సమస్య పరిష్కారమవుతుందని గతంలో నమ్మకం కల్పించినప్పటికీ, ప్రస్తుతం మళ్లీ పాత పరిస్థితులే నెలకొనే పరిస్థితి కనిపిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు సౌకర్యవంతమైన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటర్ల వివరాల సక్రమమైన మ్యాపింగ్‌పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుట్టమీది నరేందర్, సుమనలిని, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 94
శనివారం 22 ఆగస్టు 2026



# నల్లగొండ

# సిపిఐ(ఎం) నియోజకవర్గ రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

## సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి

నాంపల్లి ఆగస్టు 21(వార్త వేదిక సూర్య)

నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) మునుగోడు నియోజకవర్గం శిక్షణ తరగతుల కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ(ఎం)మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ

మునుగోడు నియోజకవర్గం సిపిఐఎం రాజకీయ శిక్షణ తరగతులు ఈనెల 25, 26, తేదీల్లో ఎస్. వి. ఫంక్షన్ హాల్ గట్టుప్పల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్టు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు

అన్ని మండలాల నుండి ఎంపిక కాబడిన ప్రతినిధులు హాజరవుతున్నారు అని ఆయన తెలిపారు

మునుగోడు నియోజకవర్గం మౌలిక సమస్యలపై కార్యాచరణ రూపొందిస్తున్నట్టు ఆయన తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు కోసం నిరంతరం పోరాటం చేస్తుంది సిపిఐ(ఎం) అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు

నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలకు మారుమూల గ్రామాలకు రోడ్లు నిర్మాణం చేసి బస్ సౌకర్యాలు కల్పించాలని అరులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలాలు అన్ని రకాల పెన్షన్లు అందజేయాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు

నియోజకవర్గంలోని నీటికి సాగునీటి ప్రాజెక్టులు నత్తనడకన సాగుతుందని ప్రభుత్వం విద్య వైద్యంలో వసతులు కరువయ్యా అని అన్నారు. ఉపాధి లేక వలసలు వెళ్తున్నారని నిరుద్యోగ యువత, అని మండిపడ్డారు



కేంద్రంలో బిజెపి సంఘ్ పరివార్ శక్తులు ప్రజల భాగోద్వేగాలతో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు అని ఆయన అన్నారు ధరల పెరుగుదల వ్యవసాయ సంక్షోభం, నిరుద్యోగం, నల్లధనం వెలికితీత, నోట్లరద్దు, జిఎస్టి వంటి వరుస వైఫల్యాలతో గట్టేకేందుకు మతోన్మాదం జాతీయ వాదం రెచ్చగొట్టి ప్రజల దృష్టిని మళ్ళిస్తుంది బిజెపి అని ఆయన మండిపడ్డారు

ప్రశ్నించే మేధావులు రచయితలు కళాకారులు అని అనచివేస్తుందని. దళిత మైనార్టీలపై జరుగుతున్న దాడులు పట్ల ప్రభుత్వం మౌనం వహిస్తుందని రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం లౌకిక ప్రజాస్వామ్య హక్కుల కోసం ప్రజలు సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య కూర దేవయ్య పెరుమాండ్ల రాజు మల్లారెడ్డి,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు




# ప్రీ ప్రైమరీ నియామకాలు వెంటనే చేపట్టాలి

## రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 21 (వార్తా వేదిక సూర్య )




తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు జిల్లాలో నూతనంగా ప్రారంభించిన 124 ప్రీ ప్రైమరీ సెక్షన్లకు ఇన్స్ క్టర్, ఆయాలను నియమించడంలో జాప్యాన్ని నిరసిస్తూ ఆ సంఘం ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యా బోధన ప్రారంభించింది. కానీ మన జిల్లాలో ఈ విద్యా సంవత్సరం నూతనంగా ప్రారంభించిన 124 ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఇన్స్ట్రక్టర్ మరియు ఆయాల నియామకం కు నోటిఫికేషన్ ఇచ్చి రెండు నెలలు గడిచినప్పటికీ నేటికీ నియామక ప్రక్రియ పూర్తి చేయకపోవడం వలన ఆయా పాఠశాలల్లో నమోదు చేసుకున్న విద్యార్థుల విద్యాబోధన తీవ్రం గా ప్రభావితం అవుతుందని, ఉన్న ఉపాధ్యాయులపై అదనపు భారం పడి ఆ పాఠశాల విద్యార్థుల విద్యా బోధనకు తీవ్ర ఆటంకం కలుగుతుందని అన్నారు. తల్లిదండ్రులకు నమ్మకం కోల్పోయి తమ పిల్లల్ని తిరిగి ప్రైవేట్ పాఠశాల వైపు వెళ్తున్నారని, దీని వలన తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడి ఆర్థికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకుల ఒత్తిడి కారణంగా ప్రక్రియ ఆగిపోయిందని అనడంలో అర్థం లేదని, అధికారులు చట్టానికి లోబడి ప్రజల కోసం పనిచేయాలని కోరారు. ఆ సంఘ జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాస చారి మాట్లాడుతూ వెంటనే తగు చర్యలు తీసుకొని నల్లగొండ జిల్లాలో 124 ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన బోధనకు ఇన్స్ట్రక్టర్ ఆయాలను నియామక ప్రక్రియను పూర్తి చేయాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యక్ష పోరాటాలు టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కమిటీ చేపడుతుందని అన్నారు. నిరసన అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలలో మరియు కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు, జిల్లా కోశాధికారి వద్య రాజు, జిల్లా కార్యదర్శులు యాట మధుసూదన్ రెడ్డి, గేర నరసింహ, మోర్తాల శ్రీనివాసరెడ్డి, మురళయ్య, నలపరాజు వెంకన్న, ఏ చిన్న వెంకన్న, కొమరాజు సైదులు, ఆడిట్ కమిటీ సభ్యులు నరసింహమూర్తి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి నర్రా సరళ, భాను ప్రకాష్, సోషల్ మీడియా కన్వీనర్ యరనాగుల సైదులు, రాగి రాకేష్, సి. హెచ్.రవీందర్, దాసరి ప్రభాకర్, పద్మ, రమణమ్మ, సూర్య కళ, సంధ్య, రమణ, నాగయ్య మరియు వివిధ మండలాల బాధ్యులు, కార్యకర్తలు, సెలక్షన్ లిస్ట్ లో మెరిట్ లో ఉన్న అభ్యర్థులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

# అప్రమత్తంగా ఉండాలి



రూపారెడ్డి హత్యను నిరసిస్తూ నల్గొండ క్లాక్ టవర్ సెంటర్‌లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 21 (వార్తా వేదిక సూర్య )

నల్గొండ క్లాక్ టవర్ సెంటర్‌లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్యను నిరసిస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఒక విద్యావేత్తగా, సమాజం పట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా విద్యార్థుల భవిష్యత్తు కోసం పనిచేసిన రూపారెడ్డి మరణం తీవ్రంగా కలచివేసిందని డివైఎఫ్ఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, మత్తు పదార్థాలు, ఇతర చెడు వ్యసనాల నియంత్రణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు మంచి విద్యతో పాటు మంచి ఆలోచనా విధానం, సామాజిక బాధ్యతను నేర్పించిన ఒక విద్యావేత్తను కోల్పోవడం సమాజానికి తీరని లోటని అన్నారు.

తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం దృష్టి పెట్టాలని, ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల్లో వచ్చే మార్పులను గుర్తించి వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. మత్తు పదార్థాల విక్రయాలను అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు చెడు వ్యసనాలపై సమాజం మొత్తం ఐక్యంగా పోరాడాలని, యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు ప్రభుత్వం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు కట్ట ప్రభాత్, డివైఎఫ్ఐ నల్గొండ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పాలాది కార్తీక్, గుండాల నరేష్, నాయకులు కార్లపూడి రాము, మాదాసు రావణ్, యువరాజ్, వేణు చారీ, శ్రీకాంత్, కిరణ్, నాగేష్,కుమార్, రఘు, అనిల్, యశ్వంత్, గిరి, శ్రవణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండ మల్లేపల్లి రూపా మేడమ్ హత్యను ఖండిస్తున్నాం : ఎస్ఎఫ్ఐ



## విద్యా విలువలు కాపాడాలి గురువులను గౌరవించాలి

## ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 21 (వార్తా వేదిక సూర్య )

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ బాలికల జూనియర్ కళాశాలలో కొండమల్లేపల్లి నాగార్జున గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్ హత్యను ఖండిస్తూ కోవ్వత్తులతో శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. అనంతరం ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యా విలువలు రోజు,రోజుకు దిగాజారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తన పాఠశాల లో చదివే విద్యార్థులు చెడు దారి పట్టకుండా మంచి మార్గంలో నడవాలని మందలించిన ప్రిన్సిపాల్ రూపా మేడమ్ అదే పాఠశాల విద్యార్థులు చంపడం బాధాకరమని విచారణ వ్యక్తం చేశారు. సమాజంలో విద్యార్థులు యువకులు చెడు వ్యసనాలకు ఆకర్షితులై గంజాయి కోసం విద్యార్థులు గంజాయి ,డ్రగ్స్ వాడి తమ జీవితాలను కష్టాల పాలు తెచ్చుకోవద్దని అన్నారు . సమాజం లో తల్లిదండ్రులను గురువులను గౌరవించటం నేర్చుకోవాలని అన్నారు. తల్లి దండ్రులు పిల్లల ను ఎంతో క్రమశిక్షణ నేర్పించాలని అన్నారు. తమ పిల్లలను సెల్ ఫోన్ లకు ,చెడు అలవాట్లు కు బానిసలు చేస్తే సమాజం లో తమ పిల్లలను ఇంట్లో కాకుండా జైల్ లో చూడాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. దారి తప్పుతున్న విద్యా విలువలతో దారి తప్పుతున్న విద్యార్థులు మాదకపు ద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు దగ్గరయి ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడుతుంటే సమాజం తలదించుకునేలా ఉందని అన్నారు. కలం పట్టాల్సిన విద్యార్థి కత్తులు పెట్టుకుంటే సమాజం తలదించుకుంటుందని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా ఉండాలి అంటే పోలీస్ యంత్రాంగం విద్యార్థులలో చట్టాలను అవగాహన కల్పిస్తూ ఎవర్నెస్ పోగ్రామ్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్లగోండ డివిజన్ కార్యదర్శి మారుపాక కిరణ్, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్,సతీష్, శ్రీలక్ష్మి,సమీరా, స్పందన, శిరీష కావ్య అంజలి, మానసా,మమత, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు

## కాన్సర్ హాస్పిటల్ దగ్గర్లో 500 కుటుంబాలకు ఆహారాన్ని అందించిన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్

కూకట్‌పల్లి, ఆగస్టు 21 (వార్త వేదిక సూర్య) :

తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ జన్మదిన సందర్భంగా గురువారం రోజు బంజారా హిల్స్ లోని బసవతారకం కాన్సర్ హాస్పిటల్ ప్రాంగణంలో క్యాన్సర్ వ్యాధి బాధితులకు, వారి 500 కుటుంబాలకు ఆహారం అందిం చారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ అశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శ్రీనివాస్ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యలతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థి నాయకులు సాయి, అనిల్, సాయి కుమార్, రాజు, లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ భ్రమరాంభా మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం

## ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి, ఆగస్టు 21 (వార్త వేదిక సూర్య) :



శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంభా మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో ధనలక్ష్మి అవతారంలో కొలువై ఉన్న అమ్మవారిని ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ఘు మాట్లాడుతూ శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం పండుగ సందర్భంగా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని కోరుకుంటూ అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్యామల, నరసింహులు, అఖిలేష్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వరలక్ష్మి వ్రతం వేడుకలు

గట్టుప్పల.ఆగస్టు 21.వార్త వేదిక సూర్య:



గట్టుప్పల మండల కేంద్రం లో శివాలయ దేవస్థానంలో సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితులు మాడా వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు వరలక్ష్మి వ్రతం ఘనంగా నిర్వహిం చారు. మహిళాలు భక్తులు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం వేడుకల్లో భక్తులు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షుడు గంజి కృష్ణయ్య.దేవస్థాన కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు భక్తులు పాల్గొన్నారు

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 94
శనివారం
22 ఆగష్టు 2026



# ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు గ్రామాలు సన్నద్ధం

**నీటి సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటలు, గ్రామీణ ఉపాధికి ప్రాధాన్యం**

**ప్రతి గ్రామానికి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక**

**ఐదు, పదేళ్ల దృష్టితో గ్రామాల అభివృద్ధి**

**ప్రతి అభివృద్ధి పనికి జియో ట్యాగింగ్ తప్పనిసరి**

**వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య శాఖల సమన్వయంతో ముందడుగు**

హైదరాబాద్ ఆగస్టు 21:( వార్తా వేదిక సూర్య )



ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో గ్రామాలను ఇప్పటి నుంచే సన్నద్ధం చేయాలని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, వాకిటి శ్రీహరి సూచించారు. నీటి సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటలు, గ్రామీణ ఉపాధికి ప్రాధాన్యతనిస్తూ ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.

రాజేంద్రనగర్‌లోని టీజీఐఆర్డీలో శుక్రవారం ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రతి గ్రామానికి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించి, ఐదు, పది సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పనులు చేపట్టాలని మంత్రులు సూచించారు. గ్రామ అభివృద్ధి ప్రణాళికలు గ్రామసభల నుంచే రావాలని, ప్రతి పనికి జియో ట్యాగింగ్ తప్పనిసరి చేయాలని తెలిపారు.

నీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊట కుంటలు, వ్యవసాయ చెరువులు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణాన్ని విస్తృతంగా చేపట్టాలని సూచించారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్య, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేసి ఒకే పనితో అనేక ప్రయోజనాలు కలిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ జీపీఎస్‌ఏపీ కేవలం పత్రం కాదని, గ్రామ భవిష్యత్తు అభివృద్ధికి మార్గదర్శకమని తెలిపారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఎల్‌నినోను ఆపలేకపోయినా దాని ప్రభావాన్ని తగ్గించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవచ్చన్నారు. రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించాలని సూచించారు. మంత్రి వాకిటి శ్రీహరి పంటల మార్పిడి, పశు సంవర్ధక, మత్స్య రంగాలపై ముందస్తు ప్రణాళిక అవసరమన్నారు.

ప్రతి గ్రామ పంచాయతీకి వెబ్‌సైట్‌ను మంత్రులు, సీఎస్ ప్రారంభించారు. గ్రామ జనాభా, వనరులు, అవసరాలు, అభివృద్ధి పనుల వివరాలను అందులో పొందుపరచనున్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అందరికీ సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను ప్రస్తుతం ఉన్న రెండు లక్షల లోపు నుంచి కనీసం 12 లక్షలకు పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు.

# మైనారిటీ అభివృద్ధికి రూ.45 కోట్ల నిధులు



మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 21(వార్త వేదిక సూర్య ):

మహబూబ్‌నగర్ పట్టణంలో మైనారిటీ సంక్షేమం, అభివృద్ధి కోసం గతంలో ఎన్నడూ లేని విధంగా సుమారు రూ.45 కోట్ల నిధులను తీసుకువచ్చామని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

వీరన్నపేటలోని హజ్రత్ హతావుల్లా షరీఫ్ ముని దర్గా వద్ద మైనారిటీ వెల్ఫేర్ ఫండ్ నుంచి రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రహరీగోడను ఎమ్మెల్యే ప్రారంభించారు. గతంలో దర్గాను సందర్శించిన సమయంలో ప్రహరీగోడ నిర్మించాలని స్థానికులు తన దృష్టికి తీసుకురాగా, నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.20 లక్షలు మంజూరు చేయించి పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.

మహబూబ్‌నగర్ పట్టణంలోని కబరస్తాన్లు, దర్గాలు, మసీదులు తదితర మైనారిటీ ప్రార్థనా స్థలాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే కొన్ని పనులు పూర్తయ్యాయని, మరికొన్ని పనులు కొనసాగుతున్నాయని వివరించారు.

హైలే అద్దీస్ ఈద్గా వద్ద కాంపౌండ్ వాల్ పనులు పూర్తయ్యాయని, రహిమానియా ఈద్గా వద్ద బౌండరీ వాల్, రాక్ కటింగ్, బ్యూటిఫికేషన్ పనులు కొనసాగుతున్నాయని, ఈ పనులు సుమారు 75 శాతం పూర్తయ్యాయని తెలిపారు.

అలాగే జామియా మసీదు వద్ద అండర్‌గ్రౌండ్, సెల్లార్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని, మదీనా మసీదు వద్ద ఎక్స్‌టెన్షన్, అదనపు గదుల నిర్మాణానికి ఎస్టిమేషన్లు సిద్ధం చేశామని చెప్పారు. మంజూరైన ప్రతి పనిని గ్రౌండ్‌లోకి తీసుకెళ్లి పూర్తి చేసే బాధ్యతను తీసుకుంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

అంతకుముందు ఎమ్మెల్యే దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం దర్గా ప్రతినిధులు ఆయనను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలీ, కార్పొరేటర్ సయ్యద్ మోసిన్, నాయకులు ఖాజా పాషా, సాదుల్లా, అబ్దుల్ హక్, రిజ్వాన్ సాయబ్, మౌనుద్దీన్ రఫీ, ఇర్ఫాన్ అమేర్, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ సాహిత్యం దేశ సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతీక



**అల్ ఇండియా ముషాయిరాకు హాజరైన ఏపీ మిథున్‌రెడ్డి..**

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 20 (వార్త వేదిక సూర్య):

ఉర్దూ సాహిత్య, సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే అల్ ఇండియా ముషాయిరా కార్యక్రమం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్‌రెడ్డి హాజరై కవులు, షాయర్లను అభినందించారు. ఉర్దూ భాష, సాహిత్యం, కవిత్వం దేశ సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతీకలని అన్నారు. ముషాయిరాల ద్వారా కవులు, సాహితీవేత్తలు తమ భావాలను ప్రజలకు చేరువ చేస్తున్నారని పేర్కొన్నారు.

భాషలు, సంస్కృతులు, సాహిత్యాలను గౌరవిస్తూ సోదరభావం, ఐక్యతను మరింత పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉర్దూ సాహిత్యం, కళా-సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడంలో ముషాయిరాల పాత్ర ఎంతో కీలకమని ఏపీ మిథున్‌రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, జిల్లా మైనారిటీ చైర్మన్ ఫయాజ్, కార్పొరేటర్లు ఉమర్ కోత్వాల్, ఆవేజ్, మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి అబ్రార్ హుస్సేన్, మైనారిటీ నాయకులు నూరుద్దీన్, బాబర్ షేక్, సాదిక్, అలీమ్, మొహీనుద్దీన్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్



# విద్యార్థులు ప్రథమ చికిత్స, సి పి ఆర్ పై అవగాహన కలిగి ఉండాలి

**రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్**

మహబూబ్ నగర్ ఆగస్టు 21 ( వార్త వేదిక సూర్య )



మహబూబ్ నగర్ జిల్లాలోని పాలమూరు విశ్వ విద్యాలయంలో బిటెక్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం మాస్టార్ ట్రేని, పాలమూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు, యూత్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త సి. బాబుల్ రెడ్డి ప్రథమ చికిత్స, సిపిర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా హాజరైన రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన ప్రథమ చికిత్స, సి పి ఆర్ పై అవగాహనను పెంచు కోవాలని కోరారు.

మాస్టార్ ట్రేని బాబుల్ రెడ్డి మాట్లాడుతూ ప్రమాదాలు ఎప్పుడు, ఎక్కడ జరుగుతాయో ఎవరికీ తెలియదని, రోడ్డు ప్రమాదాలు, విద్యుత్ షాక్, గాయాలు, కాలిన గాయాలు లేదా వ్యక్తి అకస్మాత్తుగా స్పృహ కోల్పోయిన సందర్భాల్లో మొదటి కొన్ని నిమిషాలు అత్యంత కీలకమన్నారు.సరైన సమయంలో అందించే ప్రథమ చికిత్స బాధితుడి ప్రాణాలను కాపాడటంలో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

సి పి ఆర్ నేర్చుకోవడం కేవలం ఒక నైపుణ్యం కాదని ఒక ప్రాణాన్ని కాపాడే సామర్థ్యమని అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు భవిష్యత్తులో ఇంజనీర్లు, నాయకులు, పరిశోధకులుగా ఎదగడంతో పాటు సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా కూడా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మానవ ప్రాణం విలువను గుర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల హెచ్ ఓ డి తేజ వర్ధన్, పాలమూరు లయన్స్ క్లబ్ పి ఆర్ ఓ లయన్ అశ్విని చంద్రశేఖర్, పి. బాలరామ్, వాకిటి శ్రీనివాస్ లు తదితరులు పాల్గొన్నారు.

# మండల రెవెన్యూ కార్యాలయంలో టాయిలెట్ శుభ్రం చేసిన మంత్రి జూపల్లి

**పెంట్లవెల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ**

**రికార్డులు, పెండింగ్ ఫైళ్లను పరిశీలించిన మంత్రి**

**అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం**

**ప్రజల దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టొద్దని ఆదేశం**

**పరిశుభ్రతపై అధికారులకు స్వయంగా మంత్రి పాఠం**

**పారిశుద్ధ్య సామగ్రి, టైల్స్ కోసం తక్షణ ఆర్థిక సాయం**

హైదరాబాద్ ఆగస్టు 21:( వార్తా వేదిక సూర్య )





అధికారుల నిర్లక్ష్యానికి వినూత్న రీతిలో నిరసన తెలిపిన పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పెంట్లవెల్లి మండల రెవెన్యూ కార్యాలయంలోని అపరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్డిని స్వయంగా శుభ్రం చేశారు. ప్రజలకు సేవలందించే ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉండాల్సిన అవసరాన్ని తన చర్య ద్వారా చాటిచెప్పారు.

శుక్రవారం పెంట్లవెల్లి మండల రెవెన్యూ కార్యాలయాన్ని మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులు, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను పరిశీలించారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం జరుగుతున్న తీరుపై అధికారులను ప్రశ్నించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఎందుకు ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పెండింగ్‌లో ఉంచడం, ఫైళ్ల పరిష్కారంలో జాప్యం చేయడం ఎంతమాత్రం సహించబోమని మంత్రి హెచ్చరించారు. ఆర్డీఓతో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఇకనైనా పనితీరును మార్చుకోవాలని సూచించారు.

తనిఖీ సమయంలో కార్యాలయంలోని మరుగుదొడ్లు అత్యంత అపరిశుభ్రంగా ఉండటాన్ని మంత్రి గమనించారు. సిబ్బంది నిర్లక్ష్యంపై అసహనం వ్యక్తం చేసిన ఆయన.. స్వయంగా నీళ్లు పోసి మరుగుదొడ్డిని శుభ్రం చేశారు. మంత్రి స్వయంగా పారిశుద్ధ్య పనులు చేపట్టడంతో అక్కడి అధికారులు, సిబ్బంది అవాక్కయ్యారు.

అనంతరం కార్యాలయంలో పారిశుద్ధ్య సామగ్రి, టైల్స్ ఏర్పాటుకు తన వంతుగా తక్షణ ఆర్థిక సహాయం అందించారు. కార్యాలయ పరిసరాలతో పాటు మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందించే ప్రభుత్వ సేవల్లో ఎలాంటి జాప్యం ఉండకూడదని, ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని మంత్రి స్పష్టం చేశారు. కార్యాలయాల్లో పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం అధికారుల బాధ్యత అని జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

# సీఎం విదేశీ పర్యటనపై అనవసర రాజకీయం వద్దు

**పెట్టుబడుల సమావేశాలకు అధికారుల బృందానికి అనుమతులిచ్చారు**

**ప్రైవేట్ మెడికల్ కాలేజీల అదనపు ఫీజులు వెంటనే రీఫండ్ చేయాలి**

**బీజేపీలో చేరిన ప్రముఖ వైద్యులకు రాంచందర్‌రావు స్వాగతం**

హైదరాబాద్, ఆగస్టు 21:( వార్తా వేదిక సూర్య )



ముఖ్యమంత్రి విదేశీ పర్యటనకు సంబంధించిన అనుమతుల వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ అనవసర రాజకీయాలు చేయడం మానుకోవాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు సూచించారు. ముఖ్యమంత్రితో వెళ్లే అధికారుల ప్రతినిధి బృందానికి పెట్టుబడుల సమావేశాలు, ఒప్పందాలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు కేంద్రం ఇప్పటికే అనుమతులు ఇచ్చిందని తెలిపారు.

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు, ముఖ్యమంత్రి విదేశీ పర్యటన అనుమతులు, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో విద్యార్థుల నుంచి అదనపు ఫీజుల వసూళ్లపై మాట్లాడారు.

ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు విదేశాంగ మంత్రిత్వ శాఖ రాజకీయ అనుమతి ఇవ్వకపోవడం వెనుక ఎలాంటి రాజకీయ కోణం లేదని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రులు, మంత్రుల విదేశీ పర్యటనల సందర్భంగా పర్యటన అవసరం, ఆహ్వానించిన సంస్థల నేపథ్యం, పాల్గొనే వ్యక్తుల స్థాయి, అంతర్జాతీయ ప్రోటోకాల్, దౌత్యపరమైన అంశాలు, భద్రతా ఏర్పాట్లు, ఎఫ్‌సీఆర్‌ఏ నిబంధనలు తదితర అంశాలను కేంద్రం పరిశీలిస్తుందని వివరించారు.

గతంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వ హయాంలోనూ ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలకు అనుమతులు నిరాకరించిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. 2012లో అప్పటి అస్సాం ముఖ్యమంత్రి తరుణ్ గొగొయ్ అమెరికా, ఇజ్రాయెల్ పర్యటనలకు, అప్పటి జార్ఖండ్ ముఖ్యమంత్రి అర్జున్ ముండా థాయిలాండ్ పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించిన విషయాన్ని ప్రస్తావించారు. గతంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోదీకి అమెరికా వీసా రాకుండా కాంగ్రెస్ నేతలు లేఖలు రాసిన విషయాన్ని కూడా గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి గతంలో విదేశీ పర్యటనలు చేసినప్పుడు కేంద్రం ఎలాంటి అడ్డంకులు సృష్టించలేదని, తాజా వ్యవహారాన్ని రాజకీయంగా చూడవద్దని కోరారు.

ప్రైవేట్ వైద్య కళాశాలలు నీట్ ద్వారా ప్రవేశాలు పొందిన ఎంబీబీఎస్ విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా అదనపు ఫీజులు వసూలు చేస్తున్నాయని రాంచందర్‌రావు ఆరోపించారు. నాలుగున్నర సంవత్సరాల ఎంబీబీఎస్ కోర్సుకు సంబంధించిన ఫీజును ఐదు వాయిదాల్లో చెల్లించేలా తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ నిబంధనలు ఉన్నప్పటికీ, కొన్ని కళాశాలలు ఐదేళ్లకు సంబంధించిన ఫీజును వసూలు చేస్తున్నాయని పేర్కొన్నారు. దీంతో ఒక్కో విద్యార్థి కుటుంబంపై రూ.13 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు అదనపు ఆర్థిక భారం పడుతోందని అన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేసిన అదనపు ఫీజులను విద్యార్థులకు వెంటనే తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫీజుల రీఫండ్‌కు సంబంధించి టీఏఎఫ్ఆర్‌సీ, న్యాయస్థానాల ఆదేశాలను అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, వైద్య విద్యా సంచాలకులు తక్షణమే జోక్యం చేసుకుని విద్యార్థులకు అదనంగా వసూలు చేసిన మొత్తాలను తిరిగి ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత విద్యార్థుల పక్షాన బీజేపీ నిలిచి, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ క్యాన్సర్ నిపుణుడు, క్యాన్సర్ పునరావాస కేంద్రం నిర్వాహకుడు డాక్టర్ విజయేందర్, ఎల్బీనగర్‌లోని మేఘనా ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ ప్రమోద్ బీజేపీలో చేరారు. వారికి రాంచందర్‌రావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణ డాక్టర్స్ ఫెడరేషన్ ద్వారా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కమిటీల నిర్మాణంలో డాక్టర్ విజయేందర్ కీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు. వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రముఖ వైద్యులు బీజేపీలో చేరడం శుభపరిణామమని పేర్కొన్నారు.

# మోత్కూరు మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

**- ఎమ్మెల్యే సామేల్**



**మోత్కూరు, ఆగస్టు 19 ( వార్త వేదిక సూర్య)** : గ్రామీణ, పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించడంతో పాటు మహిళల సంక్షేమం, యువతకు క్రీడా సదుపాయాలు, పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బుధవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని మినీ స్టేడియంలో రూ.32 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడ, రూ.17 లక్షల వ్యయంతో చేపట్టనున్న కార్యాలయ భవనంతోపాటు బృందావన్ కాలువలో కోటి రూపాయలతో చేపట్టనున్న మినీ బ్రిడ్జి నిర్మాణం పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు 4.29 ఎకరాల భూమిలో మినీ స్టేడియం లో క్రీడా మైదానం నిర్మిస్తున్నామన్నారు. ఇది క్రీడాకారులకు ఎంతో అవసరమన్నారు. క్రీడా మైదానాల్లో మెరుగైన వసతులు కల్పించి యువత క్రీడల వైపు ఆకర్షితులయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాను 1969 మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చదువుకున్నానని విద్యార్థి దశలో ఉన్న సమయంలో ఈ చెరువు ఎట్లా ఉందో ప్రస్తుతం అలాగే ఉందన్నారు. ఈ చెరువుపై హెచ్ఎండిఏ డిపార్ట్మెంట్ అధికారులకు తెలియజేశానని ఈ చెరువును 60,70 ఏళ్ల నుంచి ఉన్న కల్వర్టు వెడల్పు చేయడం జరుగుతుందన్నారు. శుద్ధికరణ చేసి చేపలు దుర్వినియోగం కాకుండా మత్స్య కార్మికులకు ఇబ్బందులు లేకుండా చేస్తున్నానన్నారు. రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలనలో రాష్ట్రంలో ఏ పథకాన్ని ప్రవేశపెట్టిన మహిళల పేరిట ప్రవేశపెడుతున్నామని, రేషన్ కార్డు నుండి ఉచిత బస్సు వరకు కొనసాగిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన యూపీఏ మాది చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీని అనుసరించి ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందించే క్రమంలో బాగంగా 2024 జులై 14న సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ పంపిణీ శ్రీకారం చుట్టారని తెలిపారు. నేడు రాష్ట్రంలో 1.61 లక్షల మంది రేషన్ కార్డుల లబ్ధిదారులు ఉన్నారని త్వరలో వారికి స్మార్ట్ రేషన్ కార్డులు అందుతాయని తెలిపారు. జామచెట్లబావి నుండి కొండాపురం వరకు మట్టిరోడ్డును త్వరలో బి.టి.పూర్తి చేయనున్నట్లు తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో మోత్కూరు మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి ధ్యేయంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లుగౌడ్, వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి , పిఏసిఎస్ చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు,ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి, మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్ గుండగోని రామచంద్రుగౌడ్, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ గజ్జి లింగమల్లు గ్రంధాలయం చైర్మన్ కోమటి మత్స్యగిరి మండల పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ,అన్నెపు పద్మ, స్థానిక నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, మందుల సురేష్, బద్దం నాగార్జున రెడ్డి, పల్లపు సమ్మయ్య ఏఈ సరిత రాణి, డి.ఈ.సురేందర్ కుమార్ ఆర్ అండ్ బి ఏ.ఈ మెంట స్వామి సోషల్ మీడియా కన్వీనర్లు పాలోజు శేఖరాచారి,బందెల రవి తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి

## తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్




**రామన్నపేట ఆగస్టు 19 (వార్తా వేదిక సూర్య ) :** రామన్నపేట మండలకేంద్రం లో రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఉదయం 11.00.గంటలకు (1) రోజు దీక్ష కార్యక్రమంనిర్వహించి, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకరికంటి రాము గారు మాట్లాడుతూ ప్రతి కార్మికుడికి పోస్టల్ ఇన్సూరెన్స్ చేయాలి 51 జీవోను రద్దు చేయాలి నాలుగో లేబర్ కోర్టులను రద్దు చేయాలి ఆన్లైన్లో లేనికా కార్మికుల పేర్లు వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం మండల అభివృద్ధిఅధికారి ఆవుల రాములు ఇవ్వడం జరిగినది.

**డిమాండ్స్ :**1. కనీస వేతనం ప్రతి కార్మికునికి 26000 రూ - లు ఇవ్వాలి. 2 . రెండవ్రా=జ ప్రతి కార్మికునికి వర్తించాలి. 3. జి వో నెంబర్ 51 ని సవరించాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల భిక్షం మండల అధ్యక్షులు గాదె ఎల్లయ్య బొడ్డు సాలయ్య దాసు నాగరాజు సాయిలు వీరేశం బచ్చులింగస్వామి గడ్డం ఎల్లయ్య నల్ల సుగుణమ్మ చిత్రకంటి శోభ భారతమ్మ కవిత ప్రమీల మంగమ్మ జయమ్మ ,తదితరులు పాల్గొనడం జరిగినది

# యాదగిరిగుట్టలో ఫోటోగ్రఫీ వేడుకలు



**యాదగిరిగుట్ట ఆగష్టు 19 (వార్త వేదిక సూర్య) :** యాదగిరిగుట్ట మండల కేంద్రంలో బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీడే ను యాదగిరిగుట్ట మండల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్, ప్రపంచ ఫోటోగ్రఫీ డే ను ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రఫీ అభివృద్ధికి విశేష కృషి చేసిన లూయిస్ డాగురె జయంతిని పురస్కరించుకుని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాగురె చిత్రపటానికి ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ, కాలంతో పాటు ఫోటోగ్రఫీ రంగంలో ఎన్నో మార్పులు వచ్చినప్పటికీ, ఫోటోగ్రఫీని వృత్తిగా నమ్ముకుని జీవిస్తున్న వారు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ముడి సరుకుల ధరలు పెరగడంతో ఫోటోగ్రఫీ రంగంపై ఆర్థిక భారం పెరిగిందన్నారు.

అదేవిధంగా సెల్‌ఫోన్లు, సోషల్ మీడియా విస్తృతంగా అందుబాటులోకి రావడంతో వృత్తిపరమైన ఫోటోగ్రాఫర్లకు అవకాశాలు తగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వివాహాలు, శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలు, వార్తా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న ఫోటోగ్రాఫర్లను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని కోరారు.

ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు, వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడు కర్రె శ్యామ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కనకాల ప్రభాకర్, కోశాధికారి కందోజు కిరణ్ చారి, జిల్లా పిఆర్ఓ బేతి రవికుమార్, కార్యవర్గ సభ్యులు గడ్డమీది సంతోష్ గౌడ్, నాగేష్, గుండె శివకుమార్, చిట్యాల రాజు, స్వర్గం శివ, సుక్కల రాజు, సురేష్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఫోటో రంగంలో అభివృద్ధి చెందాలి



**మోత్కూరు, ఆగస్టు 19 ( వార్త వేదిక సూర్య):** దేశంలో టెక్నాలజీ మారుతుందని, దానిని అందిపుచ్చుకొని టెక్నాలజీ ఏఐని ఫోటోగ్రఫీ రంగంలో మరింత అభివృద్ధి చెందాలని మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు కోమటి జనార్ధన్ కోరారు. ఫోటోగ్రఫీ" డే"ని పురస్కరించుకొని బుధవారం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ పితామహుడు దాగురే చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద ఫోటోగ్రఫీ జెండాను జనార్ధన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి అమరావతి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు యండి అస్లాం, కోశాధికారి ఎండి సాజిత్, సహాయ కార్యదర్శి గుండు మహేష్, భరోసా మండల అధ్యక్షులు ఉప్పల రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు పెండెం మహేష్, పులకరపు వేణు, చేపూరి అనిల్, గుడిశాల రమేష్, ఎం.డి.జక్కి మాజీ అధ్యక్షులు గుండు శ్రీను, చీమల వీరస్వామి, స్థానిక నాయకులు ఎండి జలాల్, పందుల ప్రవీణ్, ఎడ్ల ప్రవీణ్ కూరెళ్ళ విష్ణు, కోరెల రాజశేఖర్ పెద్దిసాయి, బూడిద మహేష్, జటంగి ప్రవీణ్ భాస్కర్, నజీర్, సైదులు శేఖరాచారి తదితరులు పాల్గొన్నారు.

## మోటకొండూరులో రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ

**- ముఖ్య అతిథిగా హాజరుకానున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**



**మోటకొండూరు, ఆగస్టు 19(వార్త వేధిక సూర్య):-** మోటకొండూరు మండల కేంద్రంలో (గురువారం, 20వ తేదీ) స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య హాజరుకానున్నారు. గురువారం మధ్యాహ్నం సరిగ్గా 12 గంటలకు ఆయన చేతుల మీదుగా ఈ విగ్రహావిష్కరణ ఘనంగా జరగనుందని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

**భారీ ఎత్తున తరలిరావాలని పిలుపు**

ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరుకావాలని రఘునాథ రాజు పిలుపునిచ్చారు. ముఖ్యంగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలన్నారు. అలాగే గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, మహిళా సంఘాల నాయకులు, వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు సకాలంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# 31న చలో ఇందిరాపార్క్ మహాధర్నాను జయప్రదం చేయండి

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.జహంగీర్**

**వలిగొండ: ఆగస్టు 19 (వార్తా వేదిక సూర్య)**

యాదాద్రి భువనగిరి జిల్లా పెండింగ్ ప్రాజెక్టులకు నిధుల సాధనకై డిమాండ్ చేస్తూ ఆగస్టు 29,30,31 తేదీల్లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని 29 న, భువనగిరి అంబేద్కర్ విగ్రహం నుండి పాదయాత్ర ప్రారంభమై 31న ఇందిరా పార్క్ కు చేరుకొని మహా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని 31న జరిగే చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ మహాధర్నాను వేలాదిగా రైతులు,ప్రజలుపాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.జహంగీర్ పిలుపునిచ్చారు. బుధవారం రోజున వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శిలు, ప్రజా సంఘాల మండల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం జరిగింది. అనంతరం మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భువనగిరి జిల్లా నూతనంగా ఏర్పడి దశాబ్దం అవుతున్నప్పటికీ జిల్లాలో ఎంతవరకు ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టు పురోగతి సాధించ లేదన్నారు.

జిల్లాకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉండి లక్షలాది మంది చిన్న సన్నకారు మధ్యతరగతి రైతాంగం ఆధారపడి తమ కుటుంబాలను గడుపుతున్నారన్నారు ఇక్కడి ప్రజలకు గత్యంతరం లేక విషాన్ని వెదజల్లుతున్న మూసీ పై ఆధారపడి అనేక రోగాలకు గురవుతున్నారని ప్రజల గోడును ప్రజల ఆరోగ్యాలను పట్టించుకునే పరిస్థితిలో లేని పాలకులు తమ చేతగానితనాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు.

**అరకొరకు నిధులు అత్తెసరు**

ఈ సమావేశం కందడి సత్తిరెడ్డి అధ్యక్షతన జరగగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి, మండల కమిటీ సభ్యులు మొగిలిపాక గోపాల్, చీర్క శ్రీశైలం రెడ్డి,కర్ణకంటి యాదయ్య,దుబ్బ లింగం, భీమనబోయిన జంగయ్య, శాఖ కార్యదర్శిలు ప్రజా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు దయ్యాల మల్లేశం,చేగూరి నగేష్, దొడ్డి బిక్షపతి,రాధారపు మల్లేశం, కర్నాటి మత్స్యరాణి, శీలం ఇందిర,కొండూరు సత్తయ్య, ఉంగ్రాటి పాపయ్య, వేముల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




# వెల్లంకిలో బెల్ట్ షాపులు మూసివేయాలని తీర్మానం

**రామన్నపేట ఆగస్టు 19 (వార్తా వేదిక సూర్య)**

గ్రామ ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెల్లంకి గ్రామ పరిధిలో బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలను పూర్తిగా నిషేధించాలని గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజలు, అఖిలపక్ష నాయకులు ఏకగ్రీవంగా తీర్మానించారు. గ్రామ సర్పంచ్ ఇడెం రాధ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై చర్చించారు. తీర్మానం మేరకు బుధవారం కలెక్టర్, సంబంధిత జిల్లా ఎక్సైజ్ అధికారులు, మండల ఎక్సైజ్ అధికారులు, రామన్నపేట సీఐ, ఎస్ఐలకు వినతిపత్రాలు అందజేశారు. గ్రామ పరిధిలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. సెప్టెంబర్ 1 నుంచి నిషేధం అమలు

సెప్టెంబర్ 1వ తేదీ నుంచి వెల్లంకి గ్రామ పరిధిలో ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయించినట్లు సమాచారం అందితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గ్రామంలో మద్యం విక్రయాలను అరికట్టి యువతను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచడంతోపాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామ పంచాయతీ పాలకవర్గం, ప్రజలు, అఖిలపక్ష నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇడెం రాధ శ్రీనివాస్, వార్డు సభ్యులు సండ్ల లింగయ్య, జువ్వగోని మల్లమ్మ, జింక శాంతి, మొగిలి భాగ్యలక్ష్మి, గంజి భాస్కర్, కన్నెబోయిన రాజలింగం, అఖిలపక్ష నాయకులు పర్నే వెంకట్‌రెడ్డి, ఆవనగంటి నగేష్, పున్న వెంకటేశం, కర్రె సంతోష్, బర్ల బాబురావు, నకిరేకంటి మహేష్, తాటిపాముల లింగస్వామి, గూని రాజు, గూడెల్లి దామోదర్, నకిరేకంటి నరేందర్, పాశం సతీష్, నకిరేకంటి గణేష్, గుర్రం మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## అర్థిక సహాయం అందజేసిన ఏ జే అర్ ఫౌండేషన్



**వలిగొండ: ఆగస్టు 19 ( వార్తావేదిక సూర్య ) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన దొడ్డి ఎంకమ్మ చాలా రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. బుధవారం వారి కుటుంబ సభ్యులకి ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో రూపాయలు 5000/- అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, గ్రామ యువత, ఏజేఆర్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## చేనేత కార్మిక కార్యవర్గానికి సన్మానం

**మోత్కూరు, ఆగస్టు 19 ( వార్త వేదిక సూర్య):** ఇటీవల నూతనంగా ఎన్నికైన చేనేత కార్మిక సంఘం కార్యవర్గానికి రహీంఖాన్ పేట చేనేత పారిశ్రామిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీదోర్నాల హరీష్, స్థానిక చేనేత సహకార సంఘం అధ్యక్షులు వంగరి రాములు,కోశాధికారి పోచం కన్నయ్య, కార్యదర్శి లక్ష్మణ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కార్యవర్గం చేనేత కార్మికుల సమస్య పరిష్కారం ఐక్యంగా కృషి చేయాలని కోరారు.





# యాదాద్రి భువనగిరి

# గిరిప్రదక్షిణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య





**యాదగిరిగుట్ట ఆగస్టు 19 (వార్త వేదిక సూర్య)** : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి స్వాతి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయ అధికారుల ఆధ్వర్యంలో గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలేరు ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. వేకువజామున ఆలయ ముఖ మండపంలో అర్చకులు శతఘటాభిషేకాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారి పాదాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల అయి లయ్య , ఆలయ ఈవో భవాని శంకర్ తో కలిసి గిరిప్రదక్షిణను ప్రారంభించారు. స్వాతి జన్మ నక్షత్రం సందర్భంగా నిర్వహించిన ఈ గిరిప్రదక్షిణలో వేలాది మంది భక్తులు, భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. భక్తుల ఆధ్యాత్మిక సందడితో యాదగిరిగుట్ట పరిసరాలు మార్మోగాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధి కారులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందుతూ గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు.

# ఎల్ వో సి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



**వలిగొండ: ఆగస్టు 19 ( వార్తా వేదిక సూర్య ) :** వలిగొండ మండలం నాతాళ్ళ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మస్కు బుచ్చయ్య కుమారునికి వారం రోజుల క్రితం నిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ లో సర్జరీ అయినది. ఈ సందర్భంగా బుధవారం భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి బాధిత కుటుంబానికి అందజేశారు .బుచ్చయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉలిపే మల్లేశం , మాజీ ఎంపీటీసీ ఉద్దగిరీ భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మస్కు నరసింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉద్దగిరి శంకరయ్య, కాంగ్రెస్ నాయకులు కాసుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి



**రామన్నపేట ఆగస్టు 19( వార్తా వేదిక సూర్య ) :** రామన్నపేట మండలం నీర్నెముల గ్రామానికి చెందిన బాలరాజు, రామన్నపేట పట్టణానికి చెందిన చెరుకు సత్యనారాయణ గతంలో ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేశారు. 2006 నుంచి 2019 వరకు విధులు నిర్వహించిన తమను జాబ్‌కార్డుల్లో పనిదినాలు 10 శాతానికి తగ్గిన కారణంగా విధుల నుంచి తొలగించినట్లు వారు తెలిపారు. ప్రస్తుతం వీబీజీ రామ్‌జీ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా తిరిగి పనిచేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ మేరకు బుధవారం రామన్నపేట ఎంపీడీవో ఏ. రాములు, ఏపీవో వెంకన్నకు వినతిపత్రం అందజేశారు. గతంలో సుమారు 13 సంవత్సరాల పాటు అందించిన సేవలు, తమకు ఉన్న అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వారు అధికారులను విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ పథకం అమలులో తమ అనుభవాన్ని వినియోగించుకునేలా అవకాశం కల్పించాలని కోరారు.

# మహిళలు అభివృద్ధి చెందేలా ప్రభుత్వం నిరంతరం కృషి



**మోత్కూరు, ఆగస్టు 19 ( వార్త వేదిక సూర్య):** మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. క్రింద మంజూరైన 10 లక్షల రూపాయల వ్యయంతో మహిళా సంఘ సమాఖ్య నూతన భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించి, స్వయం ఉపాధి అవకాశాలను తెలుగుపరుస్తామని తెలిపారు. ఈ గ్రామ అభివృద్ధికి ప్రజలంతా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఏలాంటి సమస్యలు నెలకొన్న తమ దృష్టికి నేరుగా తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దత్తప్పగూడెం, అనాజిపురం సర్పంచులు గుండు యాదగిరి గౌడ్, బీసు వెంకటయ్య ఉపసర్పంచ్ ఇటీకాలఎల్లమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లుగౌడ్,పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మోత్కూరు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్, మండల నాయకులు గుండగోని రామచంద్రుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పర్యటనకు ఏడుగురు కౌన్సిలర్ల డుమ్మా

**మోత్కూరు, ఆగస్టు 19 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన ఏడుగురు కౌన్సిలర్లు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అభివృద్ధి కార్యక్రమాలకు డుమ్మా కొట్టారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. స్థానిక అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏడుగురు కౌన్సిలర్లు మాత్రం కార్యక్రమాలకు దూరంగా ఉండడంతో చర్చనీయాంశంగా మారింది. జిల్లా మాజీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, పైళ్ల సోమిరెడ్డి ఫొటోను కార్యక్రమాలకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో ముద్రించకపోవడంపై అసంతృప్తితోనే తాము ఎమ్మెల్యే కార్యక్రమాలకు హాజరుకాలేదని కౌన్సిలర్లు విలేకరులకు తెలిపారు. సీనియర్ నాయకులకు తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ కార్యక్రమాలకు దూరంగా ఉన్నట్లు వారు స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే పర్యటనలో అధికార పార్టీకి చెందిన ఏడుగురు కౌన్సిలర్లు సామూహికంగా గైర్హాజరు కావడం మోత్కూరు కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత అసంతృప్తికి అద్దం పడుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ రాజకీయాల్లో అంతర్గత విభేదాలు బహిర్గతమైన నేపథ్యంలో మోత్కూరులో చోటుచేసుకున్న ఈ పరిణామం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఎమ్మెల్యే పర్యటనకు కౌన్సిలర్ల గైర్హాజరుపై పార్టీ నాయకత్వం ఎలా స్పందిస్తుందో, ఈ అసంతృప్తికి ఎలాంటి పరిష్కారం లభిస్తుందో రాబోయే రోజుల్లో వేచి చూడాల్సిందే.

# రోడ్డు నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

**- కాటేపల్లి 'ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్'లో రోడ్డు భద్రతా అవగాహన సదస్సు**

**- పాల్గొన్న మోటకొండూరు ఎస్సై కుమారస్వామి, ట్రాఫిక్ సీఐ కృష్ణ**

**మోటకొండూరు, ఆగస్టు 19(వార్త వేధిక సూర్య):-** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని, అప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని పోలీసులు సూచించారు. మోటకొండూరు మండల పరిధిలోని కాటేపల్లిలో ఉన్న ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ కంపెనీలో బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోటకొండూరు ఎస్సై కుమారస్వామి, యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐ కృష్ణ తమ సిబ్బందితో కలిసి హాజరై, కంపెనీ ఉద్యోగులకు ట్రాఫిక్ నిబంధనలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ (ముగ్గురు ప్రయాణించడం), సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రాణాపాయమని హెచ్చరించారు. మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వరాదని, మద్యం సేవించి (డ్రంక్ అండ్ డ్రైవ్) లేదా అతివేగంగా (రాష్ డ్రైవింగ్) వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తమ వెంట తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ కాపీ ,మరియు ఇన్సూరెన్స్ తదితర ధృవీకరణ పత్రాలను ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ కంపెనీ ఉద్యోగులు పాల్గొన్నారు.




# అర్హత కల్గిన ప్రతి చేనేత కార్మికునికి పెన్షన్ మంజూరు చేయాలి

**- చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు**



**మోత్కూరు, ఆగస్టు 19 ( వార్త వేదిక సూర్య):** 50 సంవత్సరాలు నిండిన ప్రతి చేనేత కార్మికునికి ఏలాంటి షరతులు లేకుండా పెన్షన్ మంజూరు చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మోత్కూరులో విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం చేయూత పథకం ద్వారా పెన్షన్ అందించేందుకు దరఖాస్తులకు ఆహ్వానించడం శుభపరిణామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చేనేత రంగంపై అదారపడి వేలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, ఏ ఆధారం లేక వృత్తి పరమైన ఇబ్బందుల కారణంగా అనేక మంది నిరుపేద చేనేత కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అటువంటి అర్హులైన చేనేత కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చేయూత పథకం ద్వారా ఆర్థిక భరోసా అందించాలని కోరారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్



**ఆత్మకూరు (ఎం), ఆగస్టు 19 (వార్తా వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం లింగరాజుపల్లి గ్రామానికి చెందిన శ్యామల భిక్షపతి ఇటీవల అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఆత్మకూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, గ్రామాభివృద్ధి ప్రదాత, వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డి స్థానిక నాయకులతో కలిసి మంగళవారం శ్యామల భిక్షపతి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ సానుభూతిని తెలియజేశారు. భిక్షపతి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, ధైర్యంగా ఉండాలని కోరారు. వారి కుటుంబానికి వైయస్సార్ ఫౌండేషన్ తరపున తక్షణ ఆర్థిక సహాయంగా పది వేల రూపాయలు నగదును అందజేశారు. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఇంజమూరి భిక్షపతి, వార్డు సభ్యులు మెట్టు జితేందర్ రెడ్డి, నాయకులు ఎర్ర లింగారెడ్డి, ఎడ్ల యాకూబ్ రెడ్డి, ఎర్ర నరేందర్ రెడ్డి, శ్యామల కిష్టయ్యలతో పాటు భారత రాష్ట్ర సమితి నాయకులు, గ్రామ ప్రముఖులు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**